RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 294 పేజీలు - 08 శుక్రవారం 18 సెప్టెంబర్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## వచ్చేనెల 1న కృష్ణా బోర్డు సమావేశం




# తెలంగాణ నేలది ధిక్కార స్వరం



● భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసమే కమ్యూనిస్టుల సాయుధ పోరాటం ● సెప్టెంబర్ 17 ప్రజాస్వామిక పాలనకు ?మార్గం వేసిన రోజు ● రైతులకు భరోసా ఉండాలి...?మహిళలు ఆర్థికంగా ఎదగాలి ● ప్రతి పేదబిడ్డకూ విద్య, వైద్యం అందించడమే లక్ష్యం ● ప్రతి ప్రాంతానికీ అభివృద్ధి చేరాలనే లక్ష్యంతో పాలన : ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 17:** తరతరాల అణచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అనీ, సమ్మక్క సారలమ్మ పోరాటం, తెలంగాణ రైతాంగ సాయు ధ పోరాటం, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ఏది చూసినా అన్యాయాన్ని ఎదిరించడమే తెలంగాణ గడ్డ స్వభావ మని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. అస్తిత్వం, ఆత్మ గౌరవం, హక్కుల కోసం ఈ నేల ఎప్ప టికప్పుడు ప్రజా చైతన్యాన్ని రగిలి స్తూనే ఉందన్నారు. తెలంగాణ చరిత్ర ప్రజలే కేంద్రంగా పాలన ఉండాలని చెబుతున్నదనీ, అదే స్ఫూర్తితో ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ, ప్రపంచంతో పోటీపడేలా ప్రజా పాలన కొనసాగిస్తున్నామని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. మిగతా2లో...

# నా దేవాలయ సందర్శనను వక్రీకరించారు

● బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 17:** రాజకీయ స్వలాభం కోసం, పవిత్రమైన దేవాలయ సందర్శనను వక్రీకరించి తనపై అత్యంత చవకబారు ఆరోపణలు చేసిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్‌లపై బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి టి హరీశ్ రావు పరువు నష్టం దావా దాఖలు చేశారు. తనపై క్షుద్రపూజల ఆరోపణలు చేసిన ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలపై హరీశ్‌రావు తరఫు న్యాయవాదులు గురువారం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ క్రిమినల్ వద్ద పరువు నష్టం దావా దాఖలు చేశారు. బీఎన్ఎస్ 2023 చట్టంలోని సెక్షన్ 356 కింద వారిపై కఠిన చర్యలు మిగతా2లో...

# సెమీకండక్టర్ రంగంలో ముందడుగు

● నాలుగేండ్లలోనే లక్ష్యాన్ని సాధించాం :మోడీ ● 76వ ఏట అడుగుపెట్టిన ప్రధానికి పలువురి శుభాకాంక్షలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ సెప్టెంబర్ 17:** భారత సెమీకండక్టర్ రంగం రెండో దశలోకి అడుగుపెట్టిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈ స్థాయికి చేరుకోవడానికి ప్రపంచ దేశాలకు దశాబ్ద కాలం పట్టగా.. భారత్ మాత్రం కేవలం నాలుగేండ్లలోనే ఆ లక్ష్యాన్ని సాధించిందని తెలిపారు. సెమీకాన్ ఇండియా సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."కమర్షియల్ చిప్‌ల ఉత్పత్తికి అవసరమైన సామర్థ్యాన్ని పెంచుకునే దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ రంగంలో ప్రపంచ దేశాల నమ్మకాన్ని భారత్ సాధించింది. అంతర్జాతీయ మిగతా2లో...

## కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం

ముఖ్యమంత్రికి దమ్ముంటే ఈ సవాల్‌ను స్వీకరించాలి

అసత్యాలతో అసెంబ్లీ పవిత్రతను దెబ్బతీస్తున్న సీఎం

మాపై సస్పెన్షన్ ఎత్తేసి నెలరోజులు సభ జరపాలి :జాతీయ సమైక్యతా దినోత్సవంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 17:** బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పుట్టిన నాటి నుంచి నేటి వరకు, సీఎం రేవంత్ రెడ్డి పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఇరు కుటుంబాల ఆస్తులపై హైకోర్టు లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణకు తాము సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఈ సవాల్‌ను స్వీకరించి వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17 - జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మిగతా2లో...




## డిసెంబర్ నుంచి 'హార్వర్డ్' కోర్సులు

## పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఓటర్ షెడ్యూల్ విడుదల

నవంబర్ 6 వరకు దరఖాస్తుల స్వీకరణ

డిసెంబర్ 30 న తుది ఓటర్ల జాబితా

ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం




## కేసీఆర్ కుటుంబ ఆస్తులపై విచారణ జరగాల్సిందే..

- టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 17:** ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన 'ఆఫ్ ది రికార్డ్' సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబ ఆస్తుల పెరిగిపోవడంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ కుటుంబ భూముల గురించిన వివరాలను చాలా లోతుగా సభ దృష్టికి తీసుకువచ్చారని మిగతా2లో...

## అడ్డంగా దొరికిన కెసిఆర్




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 17:** ఎన్నికల అఫిడవిట్‌తో కల్వకుంట్ల ముఠా అడ్డంగా దొరికిపోయిందని, సున్నా నుంచి వేల కోట్ల విలువైన ఆస్తులకు ఎదిగిన భూ బకాసురుడు కెసిఆర్ అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. తనకు ఒక్క ఎకరం కూడా భూమి లేదని 2004 కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో తెలిపిన కెసిఆర్‌కు ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు.

మిగతా2లో...

# తెలంగాణ నేలది ధిక్కార స్వరం

(మొదటి పేజీ తరువాయి)

భారతదేశంలో నిజాం ప్రాంతం అంతర్భాగం కావాలన్న ఆకాంక్షతో ఆంధ్రమహాసభ, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలు జరిగాయని వివరించారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆనాడు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన పోరాటానికి రావి నారాయణరెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి, చిట్యాల ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం వంటి ఎందరో యోధులు నాయకత్వం వహించారని తెలిపారు. ఆపరేషన్ పోలోతో నిజాం ప్రభువు భారత ప్రభుత్వానికి లొంగిపోయారనీ, 1947 సెప్టెంబర్ 17 నిజాం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామిక పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రాత్మక సందర్భమని చెప్పారు. అందుకే ప్రజా పాలన దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. సమస్యలకు పరిష్కారం చూపడం, హక్కులను కాపాడటం, ప్రభుత్వ వనరులు అందరికీ అందేలా చూడటం, ప్రతి మనిషీ ఆత్మగౌరవంతో జీవించే పరిస్థితి కల్పించడమే ప్రజా పాలన అని స్పష్టం చేశారు. **ప్రజాప్రభుత్వం రైతు పక్షపాతి** ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి అనీ, రూ.20,616 కోట్లు విడుదల చేసి రుణమాఫీ ద్వారా 23.35 లక్షల రైతుల కుటుంబాలను అప్పుల ఊబి నుంచి బయపడేశామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికి, వ్యవసాయానికి రూ.1.72 లక్షల కోట్లు ఖర్చుచేశామని వివరించారు. భూభారతి చట్టం ద్వారా సంస్కరణలు తీసుకొచ్చామనీ, భూధార్, ఏఐ ఆధారిత భూమిత్ర సేవలు ప్రారంభించామనీ, 5.94 లక్షల మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశామని చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం న్యాయ పోరాటం చేస్తున్నామనీ, పాలమూరు రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతలు, ఎస్ఎల్‌బీసీ వంటి పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కి చేరిందనీ, ఇది దేశ తలసరి ఆదాయం కన్నా దాదాపు 91 శాతం అధికమని చెప్పారు. **ఆడబిడ్డ సగర్వంగా జీవించాలి...ఆర్థికంగా, స్వతంత్రంగా ఎదగాలి**రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డా ఆర్థికంగా, స్వతంత్రంగా ఎదిగి సగర్వంగా జీవించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆడబిడ్డలకు రూ.12,385 కోట్ల ఖర్చు ఆదా అయిందని వివరించారు. 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా 1.68 లక్షల మంది ఆడబిడ్డలకు రూ.4,709 కోట్ల సహాయం చేశామని చెప్పారు. స్వయం సహాయక సంఘాలకు రూ.60,487 కోట్ల బ్యాంకు లింకేజి, రూ.1,900 కోట్ల వడ్డీ రాయితీ కల్పించామని వివరించారు. మహిళా మార్టులు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దెబస్సులు, సోలార్ ప్లాంట్ల ద్వారా మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వామిగా నిలబెడుతున్నామని సగర్వంగా చెప్పారు. **ప్రతి కుటుంబమూ ఆత్మగౌరవంతో జీవించాలి** రాష్ట్రంలోని ప్రతి కుటుంబమూ ఆత్మగౌరవంతో జీవించాలన్నదే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 15 లక్షలకుపైగా కొత్త రేషన్‌కార్డులు జారీ చేశామనీ, ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 3.42 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో 45 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామనీ, త్వరలో మరో 2.25 లక్షల మందికి ఇస్తామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇండ్లకు తొలిదశలో రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. రెండో దశలో మరో 2.50 లక్షల ఇండ్లు మంజూరు చేశామనీ, హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ టవర్ల ద్వారా లక్ష ఇండ్లు కడుతామని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించామనీ, దాని ఆధారంగా విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును శాసనసభలో ఆమోదించి రాష్ట్రపతికి పంపామని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పుననుసరించి దేశంలోనే తొలిసారి ఎస్సీ వర్గీకరణ చేపట్టామని తెలిపారు. అందుకే ప్రతి ఏటా ఫిబ్రవరి నాలుగో తేదీన తెలంగాణ సోషల్ జస్టిస్ డేను నిర్వహిస్తున్నామన్నారు. **విద్యా, వైద్యం రెండు కండ్లు** తమ ప్రజాప్రభుత్వానికి విద్యా, వైద్యం రెండు కండ్లలాంటివని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఒక్కో నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామన్నారు. విద్యార్థులకు అల్పాహారం, పాలు ఇచ్చేందుకు రూ.927 కోట్లు ఖర్చుచేస్తున్నామని చెప్పారు. 11 లక్షలమంది విద్యార్థులకు నేరుగా స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్లనే నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. విద్యారంగంలో తీసుకున్న చర్యలతో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరిందని తెలిపారు. అమెరికాకు చెందిన నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ, బ్రిటన్‌కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ లండన్ ద్వారా ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామనీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2,526 కోట్ల సహాయాన్ని అందించామని వివరించారు. గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో నూతన ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం మొదలైందన్నారు. సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభించామనీ, అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్‌లను, వరంగల్ ఆస్పత్రిని త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని హామీనిచ్చారు. 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామనీ, ఆ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. యువతలో నైపుణ్యాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు. ఐటీఐలను అడ్వాన్స్డ్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామనీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. **మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నాం** రాష్ట్రంలో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామనీ, రూ.38,595 కోట్లతో 122.9 కిలోమీటర్ల మెట్రో రెండో దశ విస్తరణకు ప్రతిపాదనలు పంపామనీ, ఆదిలాబాద్, మామునూరు ఎయిర్‌పోర్టులకు అనుమతులు సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని పునరుజ్జీవింపజేస్తున్నామన్నారు. ఆహార కల్తీని అరికట్టేందుకు టీజీసేఫ్, మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం, దేశ జీడీపీలో 10 శాతానికి వాటాను పెంచాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని వివరించారు. దాదాపు 30 వేల ఎకరాల్లో ప్రత్యేక జోన్లతో భారత్ ఫ్యూచర్ సిటీని దేశంలోనే తొలి నెట్ జీరో స్మార్ట్ సిటీగా నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026లో ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరిస్తామని చెప్పారు. రీజినల్ రింగురోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, డ్రైపోర్టులు, పారిశ్రామిక కారిడార్లు తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్అండ్‌బీ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.6,924 కోట్లతో రహదారుల పనులు సాగుతున్నాయన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయనీ, ఈ నేపథ్యంలో తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళికలతో పనిచేస్తున్నామని తెలిపారు. దీనిపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించే విషయంలో జర్నలిస్టులు సహకరించాలని కోరారు.

# కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ తమకు న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందనీ, కేసీఆర్‌పై రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసే సిట్‌లు, సెట్‌లు కాకుండా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తమ వైపు ఏ తప్పైనా బయటపడితే చట్టపరంగా ఎలాంటి శిక్షకైనా తాము సిద్ధమని ప్రకటించారు. **కాంగ్రెస్ హామీలన్నీ బోగస్** కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ ముమ్మాటికీ బోగస్ అని వెయ్యిరోజుల విఫల పాలన చూశాక తేలిపోయిందని కేటీఆర్ విమర్శించారు. వాటిపై నిలదీస్తామన్న భయంతోనే బీఆర్ఎస్‌ను సభ నుంచి సస్పెండ్ చేశారని అన్నారు. సభలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా బీజేపీతో రేవంత్ రెడ్డి కుమ్మక్కై అసెంబ్లీని ఏకపక్షంగా నడిపించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. “కళ్లల్లో కళ్లు పెట్టి చూసే ధైర్యం ప్రతిపక్షానికి లేదన్న రేవంత్‌రెడ్డికి సవాల్ విసురుతున్నా. ధైర్యముంటే శాసనసభ సమావేశాలను నెల రోజులపాటు పొడిగించి, మాపై సస్పెన్షన్లను ఎత్తేయండి. కళ్లల్లో కళ్లు పెట్టి చూడటం కాదు, 420 హామీల మోసంపై ప్రజల పక్షాన కాలర్ పట్టుకుని నిలదీస్తాం అని కేటీఆర్ హెచ్చరించారు. మహిళలకు రూ.2,500, వృద్ధులకు రూ. నాలుగు వేల పింఛన్లు, రైతులకు కరెంట్, సాగునీరు, రైతుబంధు, అర్ధాంతరంగా రద్దు చేసిన రైతుబీమాపై సభాముఖంగా నిలదీస్తామని చెప్పారు. **ముఖ్యమంత్రి పదవికే రేవంత్‌రెడ్డి కళంకం** చట్టసభల్లో అత్యున్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులు హుందాగా, పెద్దరికంతో మాట్లాడాలే తప్ప అసత్యాలు, అర్ధసత్యాలతో ప్రజలను, రాష్ట్రాన్ని, శాసనసభను తప్పుదోవ పట్టించడం అత్యంత బాధాకరమని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ పవిత్రతను దుర్వినియోగం చేశారనీ, ముఖ్యమంత్రి పదవికే తీవ్ర కళంకం తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూసి అతను కూడా నాలుగు పద్యాలు, కొటేషన్లు, పెద్దల పేర్లు చెప్తే గొప్ప నాయకుడిని అయిపోతానని శ్రీశ్రీ పేరును రేవంత్‌రెడ్డి ప్రస్తావించారని గుర్తు చేశారు. ఆ మహానుభావుడి పూర్తి పేరు కూడా రేవంత్‌రెడ్డికి తెలియదని ఎద్దేవా చేశారు. **సీఎం మాటల్లోనూ అంతే నిజం** పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఉన్నప్పుడు ప్రగతి భవన్‌లో 150 బెడ్రూములు ఉన్నాయనీ, బంగారు బాత్రూమ్‌లు కట్టారనీ, కొత్త సచివాలయం కింద నుంచి సొరంగం తవ్వుకుని లంకెబిందెలు తరలిస్తున్నారని చేసిన చిల్లర ప్రచారంలో ఎంత వాస్తవముందో, అసెంబ్లీలో సీఎం మాట్లాడిన మాటల్లోనూ అంతే నిజముందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అభయహస్తం మ్యానిఫెస్టో, ఆరు గ్యారెంటీలు ఏ మేరకు అమలయ్యాయో, ముఖ్యమంత్రి ప్రసంగం కూడా అంతే వాస్తవరూపమని చెప్పారు. మైసూరు బజ్జీలో ఎంతైతే మైసూరు ఉంటుందో రేవంత్ రెడ్డి మాటల్లోనూ అంతే నిజముందని వివరించారు. రూ.80,000 కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల కుంభకోణం జరిగిందని ఊరూరా ప్రచారం చేసి, ఢిల్లీ నుంచి ఆర్టిస్టులను, టూరిస్టులను రప్పించి, నాటకాలతో ప్రజలను బురిడీ కొట్టించి అధికారంలోకి వచ్చినట్టే, నేడు కూడా అదే అబద్ధాల వరద పారిస్తున్నారని చెప్పారు. **సిరిసిల్లలో కబ్జా భూములనడం దుర్మార్గం** సిరిసిల్ల పట్టణంలో నిరుపేదలకు, కార్మికులకు దశాబ్దాల క్రితం ఇచ్చిన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జా భూములుగా చిత్రీకరించడం అత్యంత దుర్మార్గమని కేటీఆర్ విమర్శించారు.

# అడ్డంగా దొరికిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కెసిఆర్ పుట్టుకతోనే వందల ఎకరాలు భూస్వామ్య కుటుంబంలో జన్మించారంటూ బిఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా మంత్రి పొంగులేటి కౌంటర్ ఇచ్చారు. గతంలో కెసిఆర్ ఎన్నికల అఫిడవిట్ ను ఎక్స్‌లో షేర్ చేస్తూ తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తరువాత అధికారంలో ఉన్న పదేళ్లలో కెసిఆర్‌కు భూములు భారీగా పెరిగిన విషయం,కెసిఆర్ సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ల ద్వారా స్పష్టమవుతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు, తెలంగాణ ఉద్యమకారులకు అప్పులు మిగిలితే కెసిఆర్ కుటుంబానికి మాత్రం లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఎలా వచ్చాయని మంత్రి పొంగులేటి నిలదీశారు. ఇదంతా ప్రభుత్వ, పేదల, దళితుల అసైన్డ్ భూములను దోచుకోవడం ద్వారానే కదా అని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. ఉద్యమకారుల త్యాగాల పునాదుల మీద కల్వకుంట్ల కుటుంబం లక్షల కోట్ల ఆస్తులను అక్రమంగా సంపాదించుకుంటే డ్రామారావు (కెటిఆర్) మాత్రం పుట్టుకతోనే కెసిఆర్‌కు వందల ఎకరాలు ఉన్నాయని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. మరీ కెసిఆర్ ఎన్నికల అఫిడవిట్‌లో తప్పులు రాసి మోసం చేసారా? లేక, ప్రజలకు అబద్దాలు చెబుతున్నారా అని మంత్రి పొంగులేటి నిలదీశారు.ఎన్నికల అఫిడవిట్‌లో ఎకరం భూమినే కెటిఆర్ చూపించారు ఏళ్ల తరబడి కెటిఆర్ తన అమెరికా సక్సెస్ గురించి గొప్పలు చెప్పుకుంటూ చిన్నప్పటి నుంచే తనకు వందల ఎకరాల భూములు ఉన్నాయని చెప్పుకున్నారని, కానీ, ఆయన స్వయంగా దాఖలు చేసిన 2009 ఎన్నికల అఫిడవిట్‌లో మాత్రం అసలు నిజాన్ని చెబుతోందని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. మరీ కెటిఆర్‌కు ఒక ఎకరం ఉన్న భూమి, వందల ఎకరాలుగా, వేల కోట్ల విలువైన భూములుగా ఎలా మారాయని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. కుటుం బ పాలనలో అక్రమంగా ఆస్తులను కూడబెట్టుకున్న కెటిఆర్ ఇప్పుడు తెలంగాణకు నీతులు చెబుతున్నారని, దెయ్యాలు వేదాలు వల్లిస్తే ఇంతకంటే నమ్మశక్యంగా ఉండేదని ఆయన పేర్కొన్నారు.

## డిసెంబర్ నుంచి ‘హార్వర్డ్’ కోర్సులు

**తొలి అక్షరం/హైదరాబాద్:సెప్టెంబర్ 17 :** ప్రపంచ ప్రఖ్యాత ‘హార్వర్డ్ యూనివర్సిటీ’ హైదరాబాద్‌లో ఔత్సాహికుల కోసం ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులను డిసెంబర్ నుంచి అందించనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణను ‘గ్లోబల్ నాలెడ్జ్ హబ్’గా తీర్చిదిద్దే దిశగా రా ష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని యూకే బిజినెస్ స్కూల్స్ బృందం భేటీలో ఆయన పేర్కొన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో నిర్వహించిన భేటీలో యూకే హౌస్ ఆఫ్ లార్డ్ సభ్యుడు కరణ్ బిలిమొరియా, బ్రిటిష్ కౌన్సిల్ డైరెక్టర్ జనక పుష్పనాథన్, చార్టర్డ్ అసోసియేషన్ ఆఫ్ బిజినెస్ స్కూల్స్ సీఈఓఫ్లోరా హామిల్టన్, బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ ప్రతినిధులతో సహా 30 మంది వివిధ యూకే యూనివర్సిటీ ప్రతినిధులతో సిఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. వివిధ యూకే బిజినెస్ స్కూల్స్‌కు సంబంధిం చిన డీన్‌లు, ఉన్నత స్థాయి అధికారులతో చర్చిస్తూ, విశ్వ విద్యాలయాలకు అవసరాలకు తగ్గట్టు అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం రేవంత్‌రెడ్డి వారితో తెలిపారు.

# సెమీకండక్టర్ రంగంలో ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వామ్యాలతో సెమీకండక్టర్ విభాగంపై దేశ విశ్వాసం మరింత బలపడింది. ఈ రంగానికి యువతే కీలకం. వారి నైపుణ్యాలను మెరుగుపరచడంపైనే భారత్ ప్రత్యేక దృష్టి సారించింది. చిప్‌ల డిజైన్, తయారీలో యువతకు తగిన శిక్షణ ఇస్తున్నాం. సెమీకండక్టర్ లక్ష్యాలను నెరవేర్చడంలో వారే కీలకం” అని మోడీ అన్నారు. ఇటీవల జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు కూడా భారత్‌పై ప్రపంచ దేశాల విశ్వాసాన్ని ప్రతిబింబించిందని ఆయన గుర్తు చేశారు. సెమీకండక్టర్ ఇండియా-2026 ఈవెంట్ సెప్టెంబర్ 17 నుంచి 19 వరకు ఢిల్లీలో కొనసాగనుంది. 52 దేశాల నుంచి 600 పైగా కంపెనీలు ఈ కార్యక్రమంలో పాల్గొనున్నాయి. కాగా ప్రధాని మోడీ 76 వ ఏట అడుగుపెట్టడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# వచ్చేనెల 1న కృష్ణా బోర్డు సమావేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 17:** తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వాటాల పంపిణీపై కృష్ణా బోర్డు సమావేశం నిర్వహించనుంది. వచ్చేనెల 01వ తేదీన 21వ కృష్ణాబోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు రెండు రాష్ట్రాల అధికారులకు సమాచారం అందించింది. ఈ మీటింగులో నీటి వాటాలతో పాటు వివిధ ప్రాజెక్టులపై చర్చించే అవకాశం ఉంది. ఎల్ నినో నేపథ్యంలో ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న నీటిని కేవలం తాగునీటికే వాడుకోవాలని ఇప్పటికే బోర్డు స్పష్టం చేసింది. ఈ నెల 4న త్రీమెంబర్ కమిటీ మీటింగ్‌లో 50:50 నిష్పత్తిలో నీళ్లను పంచాలని మన రాష్ట్రం డిమాండ్ చేయగా ఎపి ఎప్పటిలాగానే 66:34 రేషియోలో పంచాలని సూచించింది.

# పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఓటర్ షెడ్యూల్ విడుదల

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 17::** రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా షెడ్యూల్ విడుదలైంది. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు హైదరాబాద్-రంగారెడ్డి, వరంగల్-ఖమ్మం ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటరు జాబితా షెడ్యూల్‌పై తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు నియోజకవర్గాల్లో ఎమ్మెల్సీలు వాణిదేవి, తీన్మార్ మల్లన్న పదవి కాలం మార్చి 2027 నాటికి ముగియనుందని తెలిపారు. 2026 నవంబర్ 1ని ఓటరు నమోదుకు అర్హత తేదీగా పరిగణనలోకి తీసుకున్నామని చెప్పారు. పట్టభద్రుల ఓట్ల నమోదు కోసం ఈ నెల 20న ఎన్నికల కమిషన్ పబ్లిక్ నోటీసు ఇవ్వనుందనీ, నవంబరు 6 వరకు ఓటరు దరఖాస్తులు స్వీకరించనుందని తెలిపారు. డిసెంబర్ 30న పట్టభద్రుల తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నామని తెలిపారు. గతంలో ఓటున్న వారు కూడా మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఫారం-18తో పాటు ధ్రువీకరించిన విద్యార్హత పత్రాలు సమర్పించాలన్నారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు సీఈఓ తెలంగాణ వెబ్‌సైట్‌లో అవకాశం ఉందని చెప్పారు. ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, డిజిగ్నేటెడ్ అధికారుల వద్ద ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే పోస్టు ద్వారా కూడా ఫారం-18 దరఖాస్తుల సమర్పణకు అవకాశం కల్పించినట్టు పేర్కొన్నారు.**ఓటర్ షెడ్యూల్ వివరాలు...** 1). సెప్టెంబర్ 28న ఓటర్ల నమోదు ప్రక్రియకు నోటిఫికేషన్ 2). నవంబర్ 1, 2026 అర్హత తేదీగా ఓటర్ల జాబితా తయారీ 3).నవంబర్ 6 వరకు ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ 4).నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల 5).నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు అభ్యంతరాల స్వీకరణ 6). డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

# కేసీఆర్ కుటుంబ ఆస్తులపై విచారణ జరగాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)

మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. 2004, 2009 ఎన్నికల అఫిడవిట్లలో కేసీఆర్‌కు భూములు లేవని పేర్కొన్నారని, కానీ 2014 నాటికి 35 ఎకరాలు, 2018లో మరింత పెరిగి, 2023 నాటికి 53 ఎకరాలు ఉన్నట్లు చూపించారని వివరించారు.2023 నాటికి కేటీఆర్ కుటుంబ పేరిట 123 ఎకరాలు వచ్చాయని, 2026 నాటికి కేటీఆర్ 67 ఎకరాలు కొనుగోలు చేశారని తెలిపారు. సమర్పించిన అఫిడవిట్లకు, అసలు ఆస్తులకు ఎక్కడా పొంతన లేదని, తెలంగాణలో గజం భూమి లేని పేదలు ఎందరో ఉండగా కేసీఆర్ కుటుంబానికి ఇన్ని భూములు ఎక్కడి నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ కుటుంబం వద్ద ఉన్న భూములపై కచ్చితంగా సమగ్ర విచారణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. తాము వారిని బదనామ్ (ప్రతిష్ట దిగజార్చడం) చేయడానికి ఈ విషయాలు మాట్లాడటం లేదని, సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన తర్వాత రాష్ట్రంలోని దళితులు, బీసీ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందని అన్నారు.జన్వాడ ఫామ్‌హౌస్ తనది కాదని కేటీఆర్ అంటున్నారని, కానీ ఆయన అక్కడే ఉంటున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆ ఫామ్‌హౌస్‌ను నిర్మించారని ఆరోపించారు. అయితే, ప్రభుత్వం ఎవరి ప్రైవేట్ ఆస్తులను లాక్కునే ఉద్దేశంతో లేదని స్పష్టం చేశారు.22ఏ నిషేధిత జాబితా విషయంలో ఎక్కడో ఒకచోట అధికారుల తప్పిదం ఉండి ఉండవచ్చని, దానిపై కూడా విచారణ జరుగుతోందని చెప్పారు. ఈ నిబంధనను ముఖ్యమంత్రిగానీ, మంత్రులుగానీ తమ స్వార్థం కోసం పెట్టలేదని స్పష్టం చేశారు.స్పీకర్ తల్లిపై బీఆర్ఎస్ నేతలు వాడిన భాష ఏమాత్రం మంచిది కాదని హితవు పలికారు. పోలీసుల పట్ల బీఆర్ఎస్ నాయకులు వ్యవహరించిన తీరును తప్పుబట్టారు. గతంలో కేసీఆర్ ఢిల్లీలో ఉన్న ఇంటికి, ప్రగతి భవన్‌కు బుల్లెట్ ప్రూఫ్ తలుపులు ఏర్పాటు చేసుకున్న తీరును గుర్తుచేశారు.అలాగే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ గణనీయంగా పెరిగిందని, గతంలో పనిచేసిన ఇంచార్జ్‌లు కూడా బాగానే పనిచేశారని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ కొనియాడారు.

# నా దేవాలయ సందర్శనను వక్రీకరించారు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇందుకు సంబంధించిన వీడియో ఆధారాలను, పత్రికల్లో వచ్చిన ప్రకటనలను పెన్‌డ్రైవ్‌ల ద్వారా న్యాయమూర్తికి అందజేశారు. గత నెలలో కుటుంబ సభ్యులతో కలిసి హరీశ్‌రావు కర్ణాటకలోని కొల్లూరు మూకాంబికా దేవి ఆలయాన్ని సందర్శించుకున్న విషయం తెలిసిందే. ఈ ఆధ్యాత్మిక పర్యటనను కాంగ్రెస్ నేతలు ఉద్దేశపూర్వకంగా వక్రీకరించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని కోరుకుంటూ క్షుద్రపూజలు చేశారంటూ మహేశ్‌గౌడ్, అద్దంకి దయాకర్‌లు గాంధీ భవన్ వేదికగా, మీడియాతోపాటు సోషల్ మీడియాలో పచ్చి అబద్ధాలు ప్రచారం చేశారని పేర్కొన్నారు.రాజ్యాంగబద్ధమైన, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు, కేవలం రాజకీయ దురుద్దేశంతో వ్యక్తి వ్యక్తిత్వాన్ని, ఆయన విశ్వాసాలను కించపరిచేలా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణించామని తెలిపారు.పూజలను కూడా రాజకీయ బురద చల్లడానికి వాడుకోవడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కల్పిత ఆరోపణలపై గత నెలలోనే తన న్యాయవాదుల ద్వారా ఆ ఇద్దరు నేతలకు లీగల్ నోటీసులు పంపామని తెలిపారు. తాము చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆ నోటీసుల్లో డిమాండ్ చేశామని పేర్కొన్నారు. మహేశ్‌కుమార్ గౌడ్‌కు వచ్చిన నోటీసును కనీసం తీసుకోకుండా ఉద్దేశపూర్వ కంగా తిరస్కరించారనీ, అద్దంకి దయాకర్ వ్యాఖ్యలను సమర్థించుకుంటూ పొంతన లేని సమాధానం ఇచ్చారని వివరించారు. వారు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకునే అవకాశం ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేదనీ, న్యాయస్థానం ద్వారానే తగిన గుణపాఠం చెప్పించాలనే ఉద్దేశంతో కోర్టును ఆశ్రయించామని తెలిపారు.

# రజాకారుల దౌర్జన్యాలు చరిత్రలో చెరగని అధ్యాయం

**గుండ్రంపల్లిలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ**

**తొలి అక్షరం/చౌటుప్పల్ సెప్టెంబర్ 17:** తెలంగాణ చరిత్రలో రజాకారుల దౌర్జన్యాలు, ప్రజలపై జరిగిన అణచివేతలు చెరగని అధ్యాయంగా మిగిలిపోయాయని పలువురు పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండ్రంపల్లి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మన ప్రాంత చరిత్రలో గుండ్రంపల్లి గ్రామానికి ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. నాటి రజాకారుల దళానికి నాయకత్వం వహించిన సయ్యద్ మక్బూల్ ఆధ్వర్యంలో ప్రజలపై దోపిడీలు, దౌర్జన్యాలు జరిగాయని, ముఖ్యంగా గీత కార్మికులు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. గీత కార్మికులపై వెట్టిచాకిరి, పన్నుల భారం వంటి విధానాలను మోపడంతో పాటు వారిని ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులకు గురిచేశారని పేర్కొన్నారు. గుండ్రంపల్లిలో రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడిన వారిలో గీత కార్మికులు ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. నాటి గీత కార్మికులపై జరిగిన అన్యాయాలు, వారి పోరాటాలు, త్యాగాలను చరిత్ర నుంచి మరుగున పడనివ్వకూడదని అన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ, అనేకమంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రజలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, గౌరవంతో జీవించే అవకాశం లభించిందని పేర్కొన్నారు. నాటి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అంతటి జంగయ్య గౌడ్, ఏలూరు శంకరయ్య గౌడ్, తూర్పునూరు శంకరయ్య గౌడ్, దిండు అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా జాతీయ పతకము విష్కరణ చేసిన ఎంఈఓ బుదారపు శ్రీనివాస్




**తొలి అక్షరం/పెద్దవంగర, సెప్టెంబర్ 17:** ప్రజా పాలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం ఎం ఆర్ సి లో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి శ్రీ బి. శ్రీనివాస్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజా పాలన, ప్రభుత్వ సేవలు, విద్యాభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా పాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయుల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారి బి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా, సమర్థవంతంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా రంగంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు, సి ఆర్ పి విద్యాశాఖ సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రజా పాలన యొక్క ప్రధాన లక్ష్యం ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వ సేవలు సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడమేనని ఆయన పేర్కొన్నారు. ఈ దిశగా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, సి ఆర్ పి , ఉపాధ్యాయులు, ఎం ఆర్ సి సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం

**శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం**

**తొలి అక్షరం/చౌటుప్పల్, సెప్టెంబర్ 17:** చౌటుప్పల్‌లోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన నిమజ్జన ఊరేగింపులో విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి డప్పులు, నృత్యాలు, పాటలు, ఆటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ఉత్సాహం, క్రమశిక్షణతో నిర్వహించిన ఊరేగింపు అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ బండారు మయూర్ రెడ్డి మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు విద్యార్థుల్లో భక్తి, ఐక్యత,



క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని సూచించారు. గణనాథుని ఆశీస్సులతో విద్యార్థులందరూ విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల కరస్పాండెంట్ శ్రీమతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పండుగల ద్వారా పరస్పర స్నేహభావం, ఐక్యత పెరుగుతాయని



తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ క్రమశిక్షణతో నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం కలిసి "గణపతి బప్పా మోరియా" నినాదాలతో గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. భక్తి, సాంప్రదాయం, ఆటపాటలు, విద్యార్థుల ఉత్సాహంతో నిమజ్జన కార్యక్రమం కనులపండువగా సాగింది.

# మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం

**- అంకిరెడ్డిగూడెం డివిస్ ల్యాబొరేటరీస్ కంపెనీలో మహిళలకు అవగాహన కల్పించిన చౌటుప్పల్ పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్**



**తొలి అక్షరం/చౌటుప్పల్, సెప్టెంబర్ 17:** చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామంలోని డివిస్ ల్యాబొరేటరీస్ కంపెనీ వద్ద గురువారం మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మధ కుమార్ పాల్గొని మహిళల భద్రత, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించే విధానం, మహిళలకు అందుబాటులో ఉన్న రక్షణ, సహాయ సేవలపై అవగాహన కల్పించారు. మహిళలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమకు ఎదురయ్యే సమస్యలను వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఇన్‌స్పెక్టర్ సూచించారు. మహిళల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన బీజేపీ

**- చౌటుప్పల్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ.. సేవా సంకల్పంలో భాగంగా అనాథాశ్రమంలో అన్నదానం**

**తొలి అక్షరం/చౌటుప్పల్, సెప్టెంబర్ 17:** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ బీజేపీ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించినప్పటికీ, హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలన కొనసాగిందన్నారు. రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో భారత ప్రభుత్వం చేపట్టిన పోలీసు చర్య అనంతరం నిజాం లొంగిపోవడంతో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని




పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్‌ను బీజేపీ నిరంతరం ముందుకు తీసుకెళ్తోందని నాయకులు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనే అంశాన్ని ప్రస్తావించారని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కూడా విమోచన దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సేవా సంకల్పంలో భాగంగా అన్నదానం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప కార్యక్రమాల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని అమ్మానాన్న అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాసుల వెంకటేశంసరస్వతి దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల భిక్షం గౌడ్, జిల్లా మాజీ కమిటీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య, రమణ గోని దీపిక, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, రిక్కల సుధాకర్ రెడ్డి, దిండు భాస్కర్, ఆలే చిరంజీవి, గోశిక పురుషోత్తం, నల్ల అంజయ్య, కడారి ఐలయ్య, అమృతం దశరథ, ఉప్పు ఆంజనేయులు, గుండెబోయిన వేణు, చెరుకు శివ, వరగంటి భాను ప్రకాష్, ఊదరి రంగయ్య, బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి, బాతరాజు ప్రవీణ్తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- అమరవీరులకు ఘన నివాళులు.. ప్రజలకు పారదర్శక పాలన అందిస్తున్నాం.
- మున్సిపల్ చైర్‌పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్



**తొలి అక్షరం/చౌటుప్పల్:సెప్టెంబర్ 17:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ చైర్‌పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ కోసం, నిజాం విముక్తి పోరాటంలో తమ ప్రాణాల ను త్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ ప్రజలకు ఆమోదయోగ్యమైన, పారదర్శకమైన పాలన అందిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, ప్రజా పాలన మహోత్సవం సందర్భంగా చౌటుప్పల్ పట్టణ ప్రజలందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్, కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పొలెపల్లి లక్ష్మి ముత్త య్య, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, కొయ్యడ శేఖర్, ఆలె శ్రీలత చిరంజీవి, బద్రి గాలయ్య, దేప రమ్య రాజు, పాక చిరంజీవి, ఉడుగు జ్యోతి రమేష్, బత్తుల జయమ్మ దాసు, చింతల ఉమామహేశ్వరి సాయిలు, బుద్ధ సురేష్, పిల్లలమర్రి మధుసూధన్, కో–ఆప్షన్ సభ్యులు హన్మ మహమ్మద్, పస్తం గంగరాములు, మహమ్మద్ బాబాషరీఫ్, షేక్ నబీబి జానీ బాబా, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, పారిశుధ్య విభాగం సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి గుడి వెనకాల ఉన్న ఇళ్ళు ,తీసివేయాలని మున్సిపల్ అధికారులు నోటీసులు

**పేద ప్రజల ఇళ్ళు ,కూల్చడమే ప్రభుత్వాలక్షమా , వామపక్ష నేతలు**

**కూల్చే ఇండ్లు అయితే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పట్టాలు ఎందుకు ఇచ్చారు**

**ఇందిరమ్మ ఇల్లు ఎందుకు సాంక్షన్ చేశారు**

**ఇండ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా బాధిత కుటుంబాల ఆవేదన**

**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17:** గత 50 సంవత్సరాలుగా శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి గుడి ప్రాంతంలో సుమారు 670 కుటుంబాలు నివాసముంటున్నాము. కూలి నాలి పని చేసుకుంటూ రె క్కాడితే గాని డొక్కాడని పరిస్థితి మాది మాకు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్ల పట్టాలు ఇచ్చారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు కొన్ని సాంక్షన్ చేసి అప్పు తెచ్చి కొన్ని ఇండ్లు కట్టి కొన్ని మధ్యలోనే ఆఫ్ చేసే పరిస్థితి, వచ్చింది ఇప్పుడు రోడ్డు వెడలింగ్ తో తీసివేయాల్సి వస్తుందని ఇండ్లకు నోటీసులు ఇచ్చిన మున్సిపల్ అధికారులు ఇప్పటికిప్పుడు ఇల్లు తీయమంటే మా పరిస్థితి ఏంటి మా కుటుంబాలు









రోడ్డున పడతాయి మేము ఎక్కడికి వెళ్లాలని చర్చి కంపౌండ్ బ్రిడ్జి మీద ధర్నా చేస్తూ మాకు ఉన్నచోటే మా ఇల్లు లు మాకే కావాలని, మా ఇండ్లు తీసివేయవద్దని అవసరమైతే ప్రాణ త్యాగాల కైన సిద్దపడతామని ముగ్గురు మంత్రులను, ముఖ్యమంత్రిని వేడుకుంటున్నామని, వారన్నారు విపక్షాల నేతలుబాధితులకు మద్దతుగా బిఆర్ఎస్ బిజెపి సిపిఎం జిల్లా నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు బాధిత కుటుంబాలకు మద్దతుగా నిలుస్తూ వారికి ప్రత్యామ్నాయం చూపకుండా ఇండ్లకు నోటీసులు ఇవ్వడం ఇండ్లు కూల్చడం అమానుషమని విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు అధికార పార్టీ నాయకులు పేదలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని ధర్నాలు చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు

# వలిగొండలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం




**తొలి అక్షరం :వలిగొండ, సెప్టెంబర్ 17:** బిజెపి నాయకులు ఎలే చంద్రశేఖర్ మాట్లాడుతూ నైజాం రజాకారులను, మెడలు వంచి భారతదేశంలో విలీనం జరిపిన రోజని, వారి ఆగడాలను, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఆనాటి సంస్థానాల అన్నింటిని, భారతదేశంలో కలిపారు, తెలంగాణ అమరులను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు బోల సుదర్శన్, రాచకొండ కృష్ణ, లింగస్వామి దయాకర్, వార్డ్ నెంబర్ రామ్ నర్సు, బచ్చ శీను, మందుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు,

## అంగన్వాడి సెంటర్‌లో పోషణ మాసం కార్యక్రమము

**- తల్లి పిల్లల పోషక ఆహారంపై అవగాహనా ఇస్తున్న ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శోభరాణి**



**తొలి అక్షరం/పెద్దవంగర సెప్టెంబర్ 17:** మండలం లోని చిట్యాల గ్రామములో అంగన్వాడీ సెంటర్ లొ జరిగిన పోషణ మాసం కార్యక్రమం లొ ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభా రాణి అధ్యక్షతన గ్రామ సర్పంచ్ ఈదురు బుచ్చమ్మ ఉప సర్పంచ్ మహాలక్ష్మి గ్రామ కార్యదర్శి అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్స్ గ్రామంలోని గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లల తల్లులు కిశోర బాలికను పాల్గొనడం జరిగినది ఈ పోషణ మాసం ఒక ప్రాముఖ్యత మంచి పోషకాలు ఆహారము తీసుకోవాల్సిందిగా పోషకాహార కార్యక్రమం పాల్గొన్న అంగన్వాడీ టీచర్ ఆశవర్కర్ బాలంతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ విమోచన దినోత్సవం




**తొలి అక్షరం/పెద్దవంగర సెప్టెంబర్ 17:** మండల కేంద్రం లోని బీజేపీ కార్యాలయం లొ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి అందరికీ తెలంగాణ విమోచన దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది వారు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 కు ఎంతో ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన ఈరోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినం గా ప్రకటించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు , జిల్లా కార్యదర్శి సాయిని ఝాన్సీ, నాయకులు సోమన్న, రవి, ఆదిరెడ్డి, గణేష్, వంశీ, పుల్లయ్య, యాకన్న, తదితరులు పాల్గొన్నారు

## వర్కట్పల్లి గ్రామంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**- ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలను, విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు.**



**తొలి అక్షరం :వలిగొండ, సెప్టెంబర్ 17:** అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాలల్లో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బుత్ అధ్యక్షులు మండలోజు రాజేశ్వర చారి, ఏర్పుల శ్రీశైలం యాదవ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, పార్టీ నాయకులు సాగర్ గౌడ్, మీసాల స్వామి, కాసోజు నాగరాజా చారి, రాంప్రసాద్, సందీప్ గౌడ్ , ప్రజలు, వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు..




## విద్యార్థులకు యూనిఫామ్, బూట్ల పంపిణీ



**తొలి అక్షరం/పెద్దవంగర సెప్టెంబర్ 17:** మండలంలోని గంట్లకుంట ఎంపీయూపీఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు యూనిఫామ్, బూట్లు, టై, బెల్టులను పంపిణీ చేశారు. సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి సోమన్న విద్యార్థులకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని బాగా చదవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరిపెల్లి సర్పంచ్ రంగు మురళి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**తొలి అక్షరం/పెద్దవంగర సెప్టెంబర్ 17:** తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు కోరిపెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ , వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కలిసి జెండా ఎగరవేసారు గ్రామ పంచాయతీలో తెలంగాణ పోరాటాల చరిత్ర, విమోచన ఉద్యమ ఘట్టాలు మరియు జాతీయ సమైక్యత యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నెక్కొండ చెరువు దగ్గర అభివృద్ధి పనులు చేపట్టాలి

**● ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్.**




**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 17:** వరంగల్ జిల్లా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కలిసి , నెక్కొండ చెరువు వద్ద మహిళలు బతుకమ్మ ఆడుకొనుటకు అనువుగా ఉండే విధంగా పూర్తిస్థాయిలో బతుకమ్మ ఆట స్థలంలో సి సి, చెరువు మత్తడి దగ్గర గైడ్వాల్ ల నిర్మాణం, మెట్లు,మత్తడి కింద సిసి ప్లాట్ ఫామ్స్ , మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు తో పాటు చెరువు కట్ట మీదికి వెళ్ళుటకు పైపు కల్వర్టు నిర్మాణం (పత్తిపాక రోడ్డు)లను బతుకమ్మ పండుగ లోపు పూర్తి చేయాలని నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి బతుకమ్మ పండుగ లోపు పూర్తి స్థాయిలో నెక్కొండ చెరువు దగ్గర అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇవ్వడంతో పాటు , పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా నెక్కొండ చెరువు దగ్గర బతుకమ్మ ఆటస్థలం అభివృద్ధికి హామీ ఇచ్చిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రామాలయం చైర్మన్ కొల్లి సుధాకర్ రెడ్డి, ముసిన శ్రీను చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ .ప్రకాష్ నెక్కొండ పిహెచ్సి ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సమావేశంలో టీడీ వ్యాక్సిన్" 10 సంవత్సరముల నుండి 16 సంవత్సరముల లోపు పిల్లలందరికీ విధిగా స్కూళ్లలో ఈ వ్యాక్సిన్ ఇవ్వాల్సి ఉంటుందని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా 14 సంవత్సరముల ఆడపిల్లలందరికీ 'గర్భాశయముఖ ద్వార క్యాన్సర్' రాకుండా నిరోధించేటువంటి " హెచ్ పి వి వ్యాక్సిన్" ను తప్పకుండా ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా శిశువులకు, గర్భిణీ స్త్రీలకు ఇవ్వవలసినటువంటి వ్యాధి నిరోధక టీకాల గురించి నటువంటి విషయం గురించి తెలియజేసినారు. సీజనబుల్ వ్యాధుల గురించి నటువంటి సమాచారము, గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం గురించి వైద్య సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సమావేశంలో చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రహేల తన్వీర్ , డాక్టర్ సుమన్ పిహెచ్ఎన్ అన్న మేరీ , హెచ్ఎస్ వరమ్మ , హెల్త్ అసిస్టెంట్ రవిచందర్ రెడ్డి, స్టాఫ్ నర్స్ నౌసిన్ ఏఎన్ఎమ్స్ సరిత, రజిత, నాగలక్ష్మి, యాకలక్ష్మి, సరోజ, స్వప్న, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గోరియా నాయక్ తండాకు సిసి రోడ్లు ప్రారంభించిన లౌడియా వాగ్య నాయక్ తండా సర్పంచ్ భూక్య బాజీ మిట్టు



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని లావుడియా వాగ్యానాయక్ తండా గ్రామపంచాయతీ వెళ్ళే బస్టాండ్ నుండి గోలియా నాయక్ తండ కు సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యబాజు మీట్టు,ఉపసర్పంచ్ బోడ భీమనాయక్ తండా పెద్దమనిషి బోడ శ్రీరామ్. వార్డు మెంబర్ మమత రాకేష్ .మాజీ ఎంపిటిసి వెంకన్న,బంజరుపల్లి ఉపసర్పంచ్ ఎర్ర రాజు పాల్గొన్నారు.

## హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

**● అంబేద్కర్‌పై అభ్యంతరకర ప్రచారాన్ని అడ్డుకోవాలి:**

**● అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఊదరి వెంకటేష్**



**తొలి అక్షరం/చౌటుప్పల్:సెప్టెంబర్ 17:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై హమారా ప్రసాద్ చేసినట్లు ఆరోపిస్తున్న వ్యాఖ్యలను దళిత, బహుజన నాయకులు తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్‌ను అవమానించేలా ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ హమారా ప్రసాద్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని అరెస్ట్ చేయాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఊదరి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తంగడపల్లిలోని మహనీయుల ప్రాంగణం వద్ద బహుజన నాయకుల ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సోషల్ మీడియా వేదికగా అంబేద్కర్‌పై 'కల్పిత నాయకుడు' పేరుతో పుస్తకం రాస్తున్నట్లు, ఈ నెల 18న పుస్తకాన్ని విడుదల చేయనున్నట్లు హమారా ప్రసాద్ ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. అంబేద్కర్‌పై అభ్యంతరకరంగా ఉన్నట్లు వారు పేర్కొంటున్న ప్రచారాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి, చట్టానికి విరుద్ధంగా ఏదైనా జరిగినట్లు తేలితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా హమారా ప్రసాద్ చిత్రపటానికి చెప్పుల దండలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు కౌన్సిలర్ ఊదరి యాదయ్య, 15వ వార్డు కౌన్సిలర్ గడ్డం ఇందిరా రాజరత్నం, మాజీ ఎంపీటీసీ గ్యార కృష్ణయ్య, ఇప్ప వెంకటేష్, ఊదరి బాబురావు, ఊదరి గణేష్, ఉబ్బు ఉపేందర్, ఊదరి సుభాష్, ఊదరి ప్రకాష్, ఊదరి పెద్ద నరసింహ, ఊదరి వెంకటయ్య, ఇప్ప రాములు, దాసరి చంద్రయ్య, ఊదరి చంద్రయ్య, ఉబ్బు యాదయ్య, దాసరి కృష్ణ, ఉబ్బు దర్శన్, దాసరి నరేందర్, గ్యార రామకృష్ణ, పూదారి శంకర్, ఉబ్బు నరేష్, సుక్క సురేష్ తదితరులు పాల్గొన్నారు. హమారా ప్రసాద్‌ను తక్షణమే అరెస్ట్ చేసి, అంబేద్కర్‌పై అవమానకర ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.

## 27 ఏళ్లుగా కొనసాగుతున్న ఆజాద్ యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవాలు


**● చిన్నారుల చేతుల మీదుగా గణనాథునికి ఘనంగా ప్రత్యేక పూజలు.. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు**



**తొలి అక్షరం/చౌటుప్పల్: సెప్టెంబర్ 17:** చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో బాపూజీ కాలనీలో ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 27 ఏళ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా ఉత్సవాలను వైభవంగా కొనసాగిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా చిన్నారుల చేతుల మీదుగా గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఎంతో భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. చిన్నారులను ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను వారికి పరిచయం చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. 27 ఏళ్లుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తూ స్థానిక ప్రజలను, యువతను భాగస్వామ్యం చేయడం ఆనందంగా ఉందన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ యూత్ అసోసియేషన్ సభ్యులు, చిన్నారుల తల్లిదండ్రులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో అలమ్నై


**- 1982-86 మూడవ బ్యాచ్ రూబీ రీయూనియన్ వేడుకలు**





**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** కిట్స్ వరంగల్ మూడవ బ్యాచ్ (1982–86) రూబీ రీయూనియన్ (40 సంవత్సరాలు) వేడుకలు 18 సెప్టెంబర్ 2026,శుక్రవారం రోజున అని ఫార్మర్ రాజ్యసభ యం పి,చైర్మన్,కిట్స్ వరంగల్,కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు వెల్లడించారు. ముఖ్య అతిథి,ఫార్మర్ రాజ్యసభ యం పి,చైర్మన్,కిట్స్ వరంగల్,కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ...18 సెప్టెంబర్ 2026 రోజున 3వ బ్యాచ్ (198286) బి.టెక్ విద్యార్థుల రూబీ రీయూనియన్ వేడుకలను నిర్వహించడం తమ సంస్థకు గర్వకారణమని తెలిపారు. ఇది వారి గ్రాడ్యుయేషన్ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా 40 సంవత్సరాలకు గుర్తుగా ఉంటుందని అన్నారు..మూడవ బ్యాచ్ పూర్వ విద్యార్థులందరూ తమ కుటుంబాలతో కలిసి పెద్ద సంఖ్యలో హాజరై,ఈ రూబీ పునఃసమావేశాన్ని ఒక చిరస్మరణీయమైన,స్ఫూర్తిదాయకమైన సందర్భంగా మార్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కోశాధికారి పి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ,ఈ కార్యక్రమాన్ని అమెరికాకు చెందిన పారిశ్రామికవేత్త మరియు ఈ బ్యాచ్ పూర్వ విద్యార్థి అయిన నాయుడు వెంకటేష్ సమన్వయం చేస్తున్నారని కూడా ఆయన పేర్కొన్నారు..నాలుగు దశాబ్దాలు గడిచినప్పటికీ ఆ బ్యాచ్ సభ్యుల మధ్య ఉన్న చెక్కుచెదరని అనుబంధాన్ని మరియు ఉత్సాహాన్ని ప్రతిబింబించేలా,మూడవ రూబీ బ్యాచ్‘కు చెందిన సుమారు 120 మంది పూర్వ విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. పూర్వ విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌లు,శిక్షణ మరియు ముఖ్యంగా ప్లేస్‌మెంట్ అవకాశాల ద్వారా కిట్స్ వరంగల్ విద్యార్థులకు చురుకుగా మద్దతునిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ,రూబీ మూడవ బ్యాచ్‌కు చెందిన అనేకమంది ప్రముఖ పూర్వ విద్యార్థులు తమతమ రంగాలలో1986 బ్యాచ్‌కు చెందిన ప్రత్యేక అతిథి ప్రొఫెసర్ వి.రామగోపాల్ రావు (ఫార్మర్ డైరెక్టర్–ఐఐటీ ఢిల్లీ,గ్రూప్ వైస్ ఛాన్సలర్–బిట్స్ పిలానీ),గంధం వెంకటయ్య నాయుడు (చీఫ్ ఇంజనీర్–నీటిపారుదల శాఖ), &పి.ఎ.వెంకట కృష్ణ,నీటిపారుదల శాఖ విశ్రాంత చీఫ్ ఇంజనీర్ వెంకటకృష్ణ,అమెరికాకు చెందిన గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్ మరియు సీఈఓ వంటి వారు ఉన్నారు. గత 43 ఏళ్లలో సంస్థ పూర్వ విద్యార్థుల సంఖ్య 29,350కి పైగా పెరిగిందని,వీరందరూ తమ విశిష్టమైన సేవల ద్వారా సంస్థ యొక్క ఘనమైన వారసత్వానికి తమవంతు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య సభ్యులు,కిట్సా అధ్యక్షు లు,జాతీయ కార్యవర్గ మండలి శ్రీ సి.శ్రీధర్ రెడ్డి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి,పరిపాలనా అధికారి ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి,కిట్సా పూర్వ విద్యార్థుల వ్యవహారాలు&బాహ్య సంబంధాల శాఖ,సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి మరియు ఇన్‌చార్జ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.శ్రీకాంత్,ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్‌ఓ.ఆంజనేయులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న 120 మందికి పైగా పూర్వ విద్యార్థులు,పీఆర్ఓ డాక్టర్ డి.ప్రభాక రా చారి,పూర్వ విద్యార్థుల సంఘం(కిట్సా) సభ్యులు,విశ్రాంత అధ్యాపకులు పాల్గొంటారు

# సోషల్ మీడియా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ ముస్తాక్ నేహాల్



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హన్మకొండ 58 వ డివిజన్ కు చెందిన మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ను సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా విభాగం చైర్మన్ నవీన్ పెట్టెం ఉత్తర్వులు జారి చేసారు.మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ గతంలో యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ గా,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా,సోషల్ మీడియా వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ గా,హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పని చేసారు.ఈ సందర్భంగా మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ మాట్లాడుతూ...నాపై నమ్మకంతో సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాకు ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా విభాగం చైర్మన్ నవీన్ పెట్టెం కు,నాకు ఈ పదవి రావడానికి సహకరించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాం రెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.అప్పగించిన ఈ పదవికి పూర్తి న్యాయం చేస్తానని,పార్టీ సిద్ధాంతాలను,ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానని,కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# శ్వేతార్క మూల గణపతిని దర్శించుకున్న హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కాజీపేటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్వేతార్క మూల గణపతిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి అర్చకులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించి,స్వామివారి తీర్థప్రసాదాలు బహూకరించారు.

**గణనాథులను దర్శించుకున్న ఇనగాల** అనంతరం హనుమకొండ జిల్లా ఆత్మకూరు గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ గణేశ్ మండపాలను డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామిరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా మండపాల్లో కొలువుదీరిన గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కుటుంబ సభ్యులకు పరామర్శ** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కూరి రవి మాతృమూర్తి దశదిన ఖర్మ కార్యక్రమానికి హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి తన గాఢ సానుభూతిని తెలియజేశారు.





# ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**- నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి.**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని పిఎస్సిఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన పిఎసిఎస్ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలితం. ఎన్నో పోరాటాల స్ఫూర్తి. నిజాం నవాబుల పాలన నుంచి విముక్తి పొంది, భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17న జరుపుకుంటున్న "ప్రజాపాలన దినోత్సవం" సందర్భంగా చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి సహకార సంఘ కార్యాలయం లో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందిఅనంతరం వారు మాట్లాడుతు స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యత. ప్రజల గౌరవం, హక్కులు, సంక్షేమం కాపాడుతూ ప్రజల భాగస్వామ్యంతో, పారదర్శకతతో, సమానత్వంతో ప్రజా పాలన సంకల్పమని పేర్కొన్నారు.త్యాగధనుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, అభివృద్ధి, సంక్షేమం ప్రతి గడపకు చేరేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందరం కలిసికట్టుగా తెలంగాణలోని ప్రాథమిక సహకార సంఘలను మరింత ప్రగతిపథంలో నడిపిద్దామని వారు కోరారు ఈయొక్క కార్యక్రమం లో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఉపసర్పంచ్ సింగం శ్రావణి సోసైటీ డైరెక్టర్స్ కేవీ సుబ్బారెడ్డి చింతల వేణుగోపాల్ దేసు కుమారస్వామి మట్టే వెంకటయ్య అలవాలా వజ్రమ్మ కదురు సాంబయ్య మందటి శ్రీధర్ మార్కెట్ డైరెక్టర్స్ దొడ్డ విజయ్ బొమ్మేరాబోయిన రమేష్ మహ్మద్ ఖలీల్ వార్డ్ సభ్యులు రామరాపు శిరీష ముద్రబోయిన శ్రీకాంత్ మహ్మద్ అమీర్ దేవానబోయిన విజేందర్ సోసైటీ సీఈఓ మేకల జనార్దన్ కార్యాలయసిబ్బంది పొట్లపెల్లి సురేష్ మహ్మద్ అజమాత్ బీ రైతు లు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రజా పోరాటాలతో నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పలకవచ్చు. నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంను పురస్కరించుకొని, తెలంగాణ విముక్తి కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ,నెక్కొండ గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించిన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఈ సందర్భంగా సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడిన వీరుల స్ఫూర్తితో తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానని, సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని కొనియాడారు. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యశీ వస్తే, మన తెలంగాణకు మాత్రం 13 నెలల తర్వాత అంటే 1948 సెప్టెంబర్ 17న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. నాటి భారత దేశ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ,హోం మంత్రి కాంగ్రెస్ అగ్రనేత సర్దార్ వల్లభాయ్ పటేల్ లు తీసుకున్న ఉక్కు నిర్ణయం వల్లే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విమోచనం తో విలీనమైందని, తెలంగాణను భారతదేశంలో భాగం చేసిన ఘనత కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. కానీ ఈ సెప్టెంబర్ 17ను కొందరు, కొన్ని పార్టీలు ఓట్ల కోసం, రాజకీయం కోసం వాడుకుంటూ మతాల మధ్య చిచ్చులు పెట్టాలని చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ విద్వేష రాజకీయాలకు తావివ్వదనీ, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిజాం అణచివేత ముగిసి ప్రజల చేతికి అధికారం వచ్చిన రోజుగా భావిస్తూ. అధికారికంగా ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో మరో రకమైన నిరంకుశ పాలన సాగిందనీ, కానీ తెలంగాణ ప్రజలే ఇవాళ ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకొని,ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి స్వతంత్రం రావడానికి ఎదురొడ్డి పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరులందరికీ నివాళులు అర్పిస్తున్నామ ని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగం శ్రావణి,మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి దయ్యాల సదానందం, వార్డు సభ్యులు భూక్య రవి, రామరపు శిరీష, దేవన బోయిన విజేందర్, కక్కెర్ల విజయ, ముద్రపోయిన శ్రీకాంత్, మార్కెట్ డైరెక్టర్లు బొమ్మెరబోయిన రమేష్ యాదవ్, మహమ్మద్ ఖలీల్, కొత్తపల్లి రత్నం, దొడ్డ విజయ్, తాలూరి నరసింహస్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రసాద్, శ్రీలత, రాధిక , తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బ్యాంకు సహకారంతో వరంగల్ నగర సమగ్రాభివృద్ధి

**వరంగల్ నగరంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం పర్యటన**

**కుడా కార్యాలయంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో సమావేశం**

**నగర అభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులపై చర్చ**

**పాల్గొన్న ఎంపీ కావ్య,ఎమ్మెల్యే నాయిని, కూడా చైర్మన్ గుండు సుధారాణి,కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి,డాక్టర్ సత్య శారద,జిడబ్ల్యుఎంసీ కమిషనర్ వెంకన్న**



**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు పూనం అహ్లువాలియా ఖనిజో,అపూర్వ సెన్వి,నేహా ప్రవాస్ కుమార్ మిశ్రా,వెంకటరావు భయాన సమావేశమయ్యారు. హనుమకొండ లోని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ(కుడా)కార్యాలయంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి,హనుమకొండ,వరంగల్ జిల్లాలో కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి,డాక్టర్ సత్య శారద,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తేజావత్ వెంకన్న,ఇతర అధికారులు వరంగల్ నగర అభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులపై సమావేశాన్ని నిర్వహించారు.వరంగల్ నగరంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్న ప్రాంతాల్లో ప్రపంచ బ్యాంకు బృందం సభ్యులు పర్యటించారు.ఈ సమావేశంలో వరంగల్ నగరంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల ప్రాజెక్టు వివరాలపై చర్చించారు.అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు కలెక్టర్లు,అధికారులు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 300 మిలియన్ అమెరికన్ డాలర్ల రుణ ప్రతిపాదనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రపంచ బ్యాంకుకు ప్రతిపాదనలు సమర్పించగా,ప్రపంచ బ్యాంకు సూత్రప్రాయంగా రుణానికి ఆమోదం తెలిపిన నేపథ్యంలో జిల్లాలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా నగరాభివృద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు రుణం కింద చేపట్టేందుకు అర్హత కలిగిన ప్రాజెక్టులు,ప్రాజెక్టుల ప్రతిపాదనలు ఏ విధంగా ఉండాలి,డీపీఆర్‌లను ఏ గడువులోగా సమర్పించాలి,నగరంలోని చారిత్రక ప్రాంతాలను పరిరక్షిస్తూ పర్యాటక,మౌలిక వసతులను అభివృద్ధి చేసే విధంగా ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు.హెరిటేజ్ ప్రాజెక్టుల పరిధిలో చేపట్టనున్న పనులు,వాటిలో చేర్చాల్సిన వివిధ అంశాలపై కూడా ప్రపంచ బ్యాంకు బృందం ప్రతినిధులు అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రపంచ బ్యాంకు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతిపాదనలు,డీపీఆర్‌లను సిద్ధం చేసి సమర్పించడం ద్వారా వరంగల్ నగరంలో మౌలిక వసతులు,రవాణా,డ్రైనేజీ,పర్యాటకం,హెరిటేజ్ పరిరక్షణ,పట్టణ సుందరీకరణ తదితర రంగాల్లో సమగ్ర అభివృద్ధికి బాటలు వేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి,ఈఈ భీమ్ రావు,జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ,ఇతర అధికారులతో పాటు కన్సల్టెంట్ ప్రతినిధి ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తితో జనహృదయ నేత ప్రజా సేవకుడు రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు

**రవీందర్ యాదవ్ జన్మదినం సందర్భంగా ఈశ్వర్ కాలనీలో మెగా హెల్త్ క్యాంప్**

**ప్రజాసేవే లక్ష్యంగా... జన్మదిన వేడుకల్లో ఆరోగ్య శిబిరం**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17:** జనహృదయ నేత, షాద్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ జన్మదినం సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని ఈశ్వర్ కాలనీలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. భీమారం మాజీ సర్పంచ్ గీత వీరేశం ఆధ్వర్యంలో, విజయ కార్డియాక్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ ఆరోగ్య శిబిరానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు సూచనలు, సలహాలు అందించారు. రవీందర్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్, ఆర్భాట కార్యక్రమాలకు పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు. ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, వాణి పాండురంగారెడ్డి, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు) గోపాల్, శివ ఎస్పీ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, యుగంధర్, కానుగు అంతయ్య, చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, చీపిరి రవి, ఆకుల శ్రీను, సలీంమొద్దీన్, రాజేందర్ సింగ్, ఎంసాని శ్రీనివాస్, పెద్ది రాము, నందిగామ శ్రీనివాస్, మల్చలం భిక్షపతి, భువనేశ్వర్ రెడ్డి, పి. భిక్షపతి, గుండు అశోక్, నవీన్, సుశాంత్, ప్రశాంత్ గౌడ్, నరేందర్ రెడ్డి, నక్కల మహేష్, స్థానిక వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేష్ గుప్తా, నవీన్ దుమ్మని, సంజు నాయక్, ప్రవీణ్, రాజేష్, రాకేష్, సతీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది..అన్నం పరబ్రహ్మ స్వరూపం

**ఏకదంతా యూత్ అసోసియేషన్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్17:** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తూరు మున్సిపాలిటీలోని ఏకదంతా యూత్ అసోసియేషన్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై వినాయకుని మండపంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ మాదారం నరసింహ గౌడ్,సోమ్లా నాయక్, మాజీ ఎంపిటిసి అనురాధ కృష్ణ గౌడ్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి,కమ్మరి యాదగిరి చారి,శ్రీను చారి సిటీకేబుల్ వెంకటేష్, వీరమోని శ్రీనివాస్ ముదిరాజ్,ఎరుకలి విష్ణుమూర్తి, యువ నాయకుడు శివ చారి,తుప్పర రవీందర్,సత్యం,డీసీఎం బాలు, రంజిత్, పరంధాములు గౌడ్, అనిల్, డేవిడ్, సురేష్, కిరణ్, బాలు, యూత్ సభ్యులు సాయి పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ

● రెడ్లవాడ సొసైటీ చైర్మన్ ఆవుల శ్రీనివాస్




**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని రెడ్లవాడ గ్రామంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.రెడ్లవాడ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఆవుల శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల రాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు.శ్రీమంతుల బ్రహ్మాచారి రూ.1,06,000దిగజెర్ల స్వాతి రూ.32,000వల్లేపు మహేష్ రూ.21,000విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆవుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ( ఎంఆర్ఎఫ్ ) ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చేరిన వారు ఆసుపత్రికి సంబంధించిన అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకుని. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అవసరమైన సహాయ సహకారాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో అందించేందుకు కృషి చేస్తామని ఆవుల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బదావత్ వెంకట్రామ్, వంగాల నాగిరెడ్డి, పోలబోయిన వెంకన్న, ఎడ్ల సురేందర్, మాలోత్ శివలాల్, సింగారపు యాకయ్య, వర్రే సూరయ్య, గూగులోతు వీరన్న, చెడిపాక పూలమ్మ, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ రావుల హేమలత వేణు, మాజీ ఉపసర్పంచ్ బర్ల వీరభద్రం, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బదావత్ బాలాజీ, గ్రామ పెద్దలు మూల భద్రయ్య, బండి యాదగిరి, గోపగాని సాంబయ్య, ఈధుల యాకయ్య, తోగరు మొగిలి, రావుల సమ్మయ్య, గుండెబోయిన రవీందర్, కప్పల నరేష్, బట్టు వెంకన్న, సుంకరి ఉమేష్, బానోత్ వెంకన్న, బొడ్డు సంపత్, చెడిపాక రమేష్, అన్నంనేని రవి, బండి అఖిల్, సంకినేని ఈశ్వర్, మాలోత్ రమేష్, నిమ్మల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 19,20 తేదీలలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సమావేశాలు

**తొలి అక్షరం/హైదరాబాద్ , ఖమ్మం,సెప్టెంబర్ 17:** ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే)జాతీయ సమావేశాలు సెప్టెంబర్ 19,20 తేదీలలో బీహార్ రాష్ట్రంలోని బోధ్ గయాలో జరుగుతాయని ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు. ఆ రోజు దేశవ్యాపిత జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలనీ జాతీయ స్థాయిలో పాత్రికేయుల రక్షణకు ప్రత్యేక చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రైల్వే రాయితీ పునరుద్దరణ తదితర డిమాండ్ల సాధనకై అన్ని రాష్ట్రాల నుంచి లిసెప్టెంబర్ 19,20 తేదీలలో బోధ్ గయాలో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశాలకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఆయా రాష్ట్రాల అధ్యక్ష,కార్యదర్శులు హాజరవుతారని పేర్కొన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు గోపాల్ మిశ్రా అధ్యక్షతన బోధ్ గయాలో జరిగే ఈ రెండు రోజుల జాతీయ కౌన్సిల్ సమావేశాలలో ఆయా రాష్ట్రాల సమస్యలు, జాతీయ స్థాయి జర్నలిస్టుల సమస్యల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని మామిడి సోమయ్య తెలిపారు. పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ, జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులు, రక్షణ చట్టాలు తదితర అంశాలపై జాతీయ సమావేశాలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని, అదేవిధంగా రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులను తరలిస్తామని అన్నారు.

# రక్తదానం, పండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అంబాల సుధీర్ గౌడ్ నర్సంపేట అడ్వకేట్





**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 17:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి భారతదేశ ముద్దు బిడ్డ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా అద్యక్షులు గంట రవి కుమార్, బీజేపీ ప్రధాన కార్యదర్శి గోగుల రాణప్రతాప్ రెడ్డి, అంబాల రాంగోపాల్ గౌడ్, నెక్కొండ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ లో కార్యక్రమంలో లో పాల్గొని పండ్లు పంపిణీ చేసి ఆ భగవంతుడిని ప్రార్థించడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ కి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్న బీజేపీ కార్యకర్త అంబాల సుధీర్ కుమార్ గౌడ్ అడ్వకేట్ నర్సంపేట.

# బీరప్ప యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**తొలి అక్షరం :వలిగొండ సెప్టెంబర్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెలువర్తి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బీరప్ప యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుని సన్నిధిలో గురువారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ యాదవ్, బొడ్డు వెంకటరమణారెడ్డి హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీరప్ప యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చేగూరి మణికాంత్, ఉపాధ్యక్షులు నోముల దినేష్, ప్రధాన కార్యదర్శి నారి ఈశ్వర్, కార్యదర్శి చిన్నం నవీన్, సలహాదారులు నారి మల్లేశం, కమిటీ సభ్యులు, కురుమ సంఘం సభ్యులు, కుల పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు..

# పోచారం గ్రామంలో భూముల సర్వే

● రైతులకు అవగాహనా ఇస్తున్న దీప్యూటీ కలెక్టర్ నితీష్ త్రేని



**తొలి అక్షరం/పెద్దవంగర సెప్టెంబర్ 17:** మండలంలోని పోచారం గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ట కార్యక్రమం లో భాగముగా ప్రభుత్వం భూములను రి సర్వే చేస్తున్నారు కావున రైతులకు సర్వే విషయం లో కొన్ని సూచనలు సర్వే యొక్క ముఖ్య ఉద్దేశం సర్వే ప్రయోజనం రైతులకు ఉన్నటువంటి అనుమానాలు అన్నికూడా వివరంగా రైతులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ గణేష్. సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్. సర్వే దీప్యూటీ ఇన్స్పెక్టర్ సురేందర్. స్థానిక తహసీల్దార్ వినోద్ కుమార్. సర్వేయర్ ఉపేందర్. గ్రామ సర్పంచ్ శ్యామసుందర్ రెడ్డి. ఉపసర్పంచ్ సీతారామ్ నాయక్. వార్డ్ సభ్యులు యాకన్నా. వెంకన్న. గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలి: సర్పంచ్ చందు నాయక్

- విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నదానం





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17:** ఫరూక్‌నగర్ మండల పరిధిలోని ఉప్పరగడ్డ గ్రామపంచాయతీ లాల్‌సింగ్ తండాలో యువకులు ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర స్వామి మండపంలో గురువారం రాత్రి సర్పంచ్ చందు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చందు నాయక్‌తో పాటు కానిస్టేబుల్ కృష్ణా నాయక్, బొజ్జ నాయక్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.సర్పంచ్ చందు నాయక్ మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు లేక ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మేలు జరగాలని స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. లాల్‌సింగ్ తండాలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని, భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

● మోత్కూల గూడ సర్పంచి జెట్ట లావణ్య రమేష్ ● వినాయకుడికి ఘనంగా ప్రత్యేక పూజలు ● మోత్కూల గూడలో ఘనంగా వినాయక పూజలు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17:** నందిగామ మండలం మోత్కూల గూడలో బేడ బుడగ జంగం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద గురువారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లో సంతోషం నిండాలని కోరుకున్నారు. వినాయకుడి కృపతో గ్రామానికి అన్ని విధాలా మేలు జరగాలని ప్రార్థించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లమ్మ నరసింహులు, వార్డు సభ్యులు బీర్ల రమేష్, బేడ బుడగ జంగం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# గుబ్బగుర్తిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

- పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన సర్పంచ్ దంతాల ప్రశాంతి

**తొలి అక్షరం/ కొనిజర్ల సెప్టెంబర్ 17:** కొనిజర్లమండలంలోని గుబ్బగుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దంతాల ప్రశాంతి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యుగంధర్, గ్రామ కార్యదర్శి నరేష్, పారిశుద్ధ్య కార్మికులు, దంతాల నరసింహారావు, శాంతకుమార్, నిఖిల్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల ఆవిర్భావ దినోత్సవ కరపత్రం ఆవిష్కరణ



**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 17:**నెల్లికుదురు మండల కేంద్రంలో ఉద్యమకారులచలో యాదగిరిగుట్ట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని శుక్రవారం ఆ సంఘం మండల అధ్యక్షుడు కుమ్మరి కోట్ల మౌనేందర్ అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాతెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు విరగని మల్లేశం గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి పెరుమాండ్ల చంద్రమౌళి గౌడ్ హాజరై మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన యాదగిరిగుట్టలో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో నీ బాలకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన తెలంగాణ మనదేశ ఉద్యమకారులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధగాని ఉపేందర్ ,గొడుగు రామకృష్ణ, బొమ్మ రాతి, నాగన్న, తో పాటు కొంత మంది పాల్గొన్నారు.

# యూపీఐ చార్జీల భారం మోపుతున్న మోడీ ప్రభుత్వం




**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 17:**నెల్లికుదురు మండల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో సామాన్య ప్రజల నడ్డివిరిచేలా యూపీఐ చెల్లింపులపై చార్జీల భారం మోపుతుందని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య, ఇరుగు అనిల్ లు విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న యూపీఐ చెల్లింపులపై చార్జీలకు వ్యతిరేకంగా నిరసనగా నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి ఆలేరు క్రాస్ రోడ్ ల వద్ద నిరసనలు చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ ఫోన్ పే,గూగుల్ ప్లే,పేటీఎం చెల్లింపులపై చార్జీల బాదుడు మానుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, సామాన్యులపై భారం మోపుతున్న బీజేపీ ప్రభుత్వ వైఖరి నశించాలని నినాదాలు చేశారు. కొన్నేళ్లుగా ఉచితంగానే డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తున్నా మని గొప్పలు చెప్పుకుంటున్న మోదీ ప్రభుత్వం, తాజాగా యూపీఐ లావాదేవీలపై చార్జీలు వసూలు చేయడం దుర్మార్గ పూరితమని మండిపడ్డారు.అమెరికా, వీసా, మాస్టర్ కార్డుల ఒత్తిడి మేరకు కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చర్యకు ఉపక్రమించటం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే మోడీ ప్రభుత్వం ఇలాంటి ప్రజావ్యతిరేక చర్యలను విడనాడాలని డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలపై భారం వేసే మోడీ ప్రభుత్వ చర్యలను అన్ని వర్గాల ప్రజలు నిరసిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ.(ఎం.ఎల్) మాస్ లైన్, నాయకులు దొడ్డ కేశవులు, కావటి రమేష్, తోట రవీందర్ ఐలయ్య భరత్ ,మధు, బిక్య, తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న నూతన ఎక్సైజ్ అధికారులు

- భాద్రపద మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు






**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్17:** షాద్‌నగర్ నూతన ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె. వెంకటరెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్లు కుమారస్వామి, సునీతతో పాటు ఎక్సైజ్ సిబ్బంది భాద్రపద మాసం సందర్భంగా శ్రీ ఉత్తర రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఎక్సైజ్ సిబ్బంది మొత్తం కలిసి స్వామివారిని దర్శించుకోవడం విశేషంగా నిలిచింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ జమ్మలపూర్ సంతోషి చందులాల్, రాయికల్ గౌడ సంఘం తరపున చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరుల త్యాగాలను స్మరించుకోవాలి: ఎమ్మెల్యే శంకర్

- ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే తెలంగాణ వీరులకు నిజమైన నివాళి
- ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం.. జాతీయ జెండా ఆవిష్కరణ



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్17:** తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ఎంతో ప్రాధాన్యత ఉందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్, ఎమ్మెల్యే క్యాంపు, ఎంపీడీవో, తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలతో పాటు అమరవీరుల స్తూపం వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటాలు, ప్రజాస్వామ్యం కోసం జరిగిన ఉద్యమాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు యోధులు, కాంగ్రెస్ నాయకులు, సామాన్య ప్రజలు పోరాటాలు సాగించారని తెలిపారు. భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం నిజాం పాలన ముగిసి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందన్నారు.అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, జాతీయ సమైక్యతను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 సేవా సంకల్పానికి ప్రతీకగా నిలిచింది

- దివ్యాంగుల సంక్షేమానికి డీకే అరుణ పెద్దపీట
- వికసిత్ భారత్ దిశగా దేశం ముందుకు సాగుతోంది







**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17:** సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన రోజని ఎంపీ డీకే అరుణ అన్నారు. హైదరాబాద్ విమోచన దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం, ప్రజాపాలన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం, విశ్వకర్మ జయంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 149 మంది దివ్యాంగులకు 284 సహాయక ఉపకరణాలను పంపిణీ చేయడంతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ ప్రజాసేవలో 25 ఏళ్లుగా కొనసాగుతున్న తన ప్రస్థానంలో ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. దేశ అభివృద్ధి, మహిళల అభ్యున్నతి, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కేంద్రం కృషి చేస్తోందన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా దేశం ముందుకు సాగుతోందన్నారు. దివ్యాంగులు ఆర్థికంగా, సామాజికంగా స్వావలంబన సాధించేలా సబ్సిడీ రుణాలు, సంక్షేమ పథకాల ద్వారా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో మోడీ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 17:** రామన్నపేట మండల బీజేపీ అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్ లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేత, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్, లక్ష్మీనారాయణ, పద్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్ చారి, ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, కార్యదర్శులు గన్నేబోయిన మధు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మునిపంపులలో మోడీ జన్మదినం, విమోచన దినోత్సవం





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 17:**మునిపంపుల గ్రామంలో ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక అర్చన, మొక్కలు నాటే కార్యక్రమం, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది.బీజేపీ సీనియర్ నాయకులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో వికసిత్ భారత్ సాకారం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డోగిపర్తి భాస్కర్, ఏలూరి రవి, యాదాసు లక్ష్మణ్, మామిండ్ల కృష్ణ, కొమిర తిరుమలేష్, బూడిద కిరణ్, కర్నాటి నరేష్, పాల శేఖర్, తంగళ్ళపల్లి నందకిషోర్, కూరెళ్ళ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్ణవేణి విద్యార్థికి జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 17:**భువనగిరి బీచ్ మహల్ హైస్కూల్ లో జరిగిన నేషనల్ సైన్స్ సెమినార్ లో రామన్నపేట క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు తస్లీం ఖానం, ఎస్. శ్రీకారుణ్య జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి సాధించారు. ఇండియన్ ఎనర్జీ బాస్కెట్ 2047 అంశంపై వారి ప్రదర్శన ఆకట్టుకుందని కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. గైడ్ టీచర్ మురళి, ప్రిన్సిపాల్ బి. సురేష్, అకాడమిక్ డైరెక్టర్ మణి విద్యార్థులను అభినందించారు

## మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరాచారిని సన్మానించిన భీమ్ ఫాలోవర్స్



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 17:**మునిపంపుల గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద భీమ్ ఫాలోవర్స్ మునిపంపుల ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ, బీజేపీ నాయకులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భీమ్ ఫాలోవర్స్ సభ్యులు, గ్రామ యువత, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాసు విక్రమ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట, సెప్టెంబర్ 17:** నకిరేకల్ నియోజకవర్గం, రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రమ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై సర్పంచ్ విక్రమ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛం అందజేసి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్ గా విక్రమ్ గారు గ్రామ అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జన్నారం క్రాస్‌రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం

## - అశోక్ లేలాండ్ వాహనంబైక్ ఢీ



**తొలి అక్షరం/ ఏన్కూర్ సెప్టెంబర్ 17:** జన్నారం క్రాస్‌రోడ్ వద్ద గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండల కేంద్రం వైపు నుంచి వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం, తల్లాడ వైపు నుంచి ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఏన్కూర్ ఎస్సై సంధ్య సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.గాయపడిన ఇద్దరినీ అంబులెన్స్‌లో ఖమ్మం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

# ఏన్కూరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షుడిగా ఇస్లావత్ నరసింహ, ప్రధాన కార్యదర్శిగా బానోతు రమేష్, కోశాధికారిగా ఎమ్మెస్ గోపాలరావు



**తొలి అక్షరం/ఏన్కూర్ సెప్టెంబర్ 17:** ఏన్కూరు ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెంబర్ 225/2025 కు సంబంధించి 2026-27 సంవత్సరం నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవికి ఇస్లావత్ నరసింహ, ప్రధాన కార్యదర్శి పదవికి బానోతు రమేష్, కోశాధికారి పదవికి ఎమ్మెస్ గోపాలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా ఎలుగోటి అశోక్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా భానోత్ గోపికృష్ణ, ప్రచార కార్యదర్శులుగా వినోద్ కుమార్, ధరావత్ రాము, కార్యవర్గ కార్యదర్శులుగా సాయి లక్ష్మణ్, గుగులోత్ మజీలాల్, గౌరవ సలహాదారులుగా బాలబత్తుల శివకుమార్, జాయింట్ సెక్రటరీగా కాటేపల్లి చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఐక్యతను కాపాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఏన్కూరు మండలంలోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ప్రజలకు మరియు అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తామని పేర్కొన్నారు.ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సభ్యులందరి సహకారంతో ముందుకు సాగుతామని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సమష్టిగా పనిచేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు భావసింగ్, ఠాగూర్, గోపి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

# ఖమ్మం జిల్లా గిరిజనుల సమస్యలను జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లిన సేవాలాల్ సేన నాయకులు



**తొలి అక్షరం/ఏన్కూర్ సెప్టెంబర్ 17:** ఖమ్మం జిల్లాలోని గిరిజనుల సమస్యలు, వారి హక్కులు, సంక్షేమం తదితర అంశాలపై సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా నాయకులు జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు భుక్యా నరసింహ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భుక్యా వినోద్ కుమార్ రాథోడ్ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాటోత్ హుస్సేన్ నాయక్‌కు వివరించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గిరిజనుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. గిరిజనుల సమస్యలకు సంబంధించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సేవాలాల్ సేన నాయకులు కోరారు. ఇటీవల సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఏర్పాటు కావడం పట్ల జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అభినందనలు తెలిపారు. గిరిజన సమాజ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పనిచేయాలని, గిరిజనుల హక్కులు మరియు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులకు సూచించారు. సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో గిరిజనుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా నాయకులు తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గిరిజనుల సమస్యలను తెలుసుకుని, వాటిని సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ దేవేందర్ నాయక్, భుక్యా సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.గిరిజనుల సమస్యలపై జాతీయ స్థాయిలో సంబంధిత అధికారుల దృష్టిని ఆకర్షించేలా భవిష్యత్‌లో కూడా సేవాలాల్ సేన తరపున కార్యక్రమాలను కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

# మేడేపల్లి అమరుల త్యాగాలను స్మరించుకుందాం...

## - భూక్య వీరభద్రం సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి

**తొలి అక్షరం /ఏన్కూర్ సెప్టెంబర్ 17:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ గురువారం మేడేపల్లి గ్రామంలో సిపిఎం జెండాను దొంతబోయిన నాగేశ్వరావు అధ్యక్షతన బండ్ల చిన్నయ్య ఎగురవేశారు.అనంతరం ఈ కార్యక్రమంలో సిపిఎం మండల వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం మాట్లాడుతూ మేడపల్లి ప్రాంతంలో తాటి సత్యం తాటి సుబ్బమ్మ బండ్ల పెద్ద జోగయ్య లు ఆనాడు నైజాం నవాబు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు కోల్పోయారని,తెలంగాణ సాయుధ పోరాటం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ పోరాటమని,ఈ పోరాటం నిజం నిరంకుశ రాచరికనికి భూస్వాముల నిర్బంధ దోపిడీకి వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం భూమి కోసం భుక్తి కోసం సాగిన ఈ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు ఈ పోరాటాన్ని వ్యతిరేకించినవారు వక్రీకరించిన వారు ఆ పోరాటానికి తామే వారసులమని ప్రచారం చేసుకుంటున్నారని ఆయన అన్నారు తెలంగాణ సాయుధ పోరాటంలో కాంగ్రెస్ పాల్గొనలేదని నైజాం కు సన్నిహితంగా ఉంటూ కమ్యూనిస్టులపై తప్పుడు ప్రచారాలు చేశారని, ఈ పోరాటానికి నిజమైన వారసులు దేశభక్తులు కమ్యూనిస్టులేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండ్ల చిన్న జోగయ్య పార్టీ మండల కమిటీ సభ్యులు ఇటకాల లెనిన్ ఏర్పుల రాములు పి నాగార్జున వాగబోయిన పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు



# జయహో పత్తి విత్తనాలతో అధిక దిగుబడులు

● గుబ్బగుర్తిలో శ్రీకర్ సీడ్స్ ఆధ్వర్యంలో పత్తి క్షేత్ర ప్రదర్శన.. రైతులకు అవగాహన




**తొలి అక్షరం/కొనిజర్ల సెప్టెంబర్ 17:** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో శ్రీకర్ సీడ్స్ఎల్లోరడో అగ్రిటెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జయహో పత్తి విత్తనాల ఫీల్డ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కంది దుర్గారావు రైతు పొలంలో నిర్వహించిన పత్తి సాగు క్షేత్ర ప్రదర్శనకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో మండల వ్యవసాయ శాఖ అధికారి బాలాజీ, కంపెనీ ప్రతినిధులు పాల్గొని ఆరుతడి, మెట్ట పంటల సాగు విధానాలు, వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా మెట్ట పంటల సాగుపై దృష్టి సారించాలని అధికారులు సూచించారు. కొనిజర్ల మండలంలో సుమారు 16 వేల ఎకరాల్లో పత్తి సాగు చేసినట్లు తెలిపారు. మోస్తరు వర్షాలు కురవడంతో పత్తి పంట సాగులోకి వచ్చిందని పేర్కొన్నారు.ఎకరానికి 12 నుంచి 15 క్వింటాళ్ల దిగుబడి వచ్చే విధంగా పత్తి కాపు ఉందని రైతులు తెలిపారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శ్రీకర్ సీడ్స్ కంపెనీ పత్తి విత్తనాలను సాగు చేసిన రైతులు తమ అనుభవాలను వివరించారు. రైతులు తమ ప్రాంత పరిస్థితులకు అనుగుణంగా నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని సాగు చేయాలని సూచించారు.శ్రీకర్ కంపెనీ విత్తనాలను వినియోగించి మంచి దిగుబడులు సాధించిన రైతులను కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. పత్తి సాగు అనంతరం నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో మొక్కజొన్న పంటను సాగు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో శ్రీకర్ సీడ్స్ఎల్లోరడో అగ్రిటెక్ లిమిటెడ్ ఏరియా మేనేజర్ పల్లెబోయిన భరత్, మిరియాల సంపత్, రామారావు, మోహన్ రెడ్డి, మారుతీ, రామకృష్ణ, సత్యనారాయణ రెడ్డి, ఉపేందర్, నరేందర్, లాలు, రైతులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సూరారంలో ఎమ్మార్పీఎస్ జెండా పండుగ




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 17:** మండలంలోని సూరారం గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా మాదిగలపై జరిగిన దాడి నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించారు.డప్పు చప్పుళ్లతో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ, మాదిగల ఆత్మగౌరవం కోసం మంద కృష్ణ మాదిగ సాగించిన పోరాటాలను కొనసాగిస్తామని అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి, దుబ్బ రామకృష్ణ, దండోరా మల్లేష్, మండల ఇంచార్జీ నల్ల స్వామి, మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, గ్రామ శాఖ అధ్యక్షులు బందెల నరేష్, బొడ్డు శంకరయ్య, ఉత్త టూరు. సర్పంచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట పట్టణంలో కాంగ్రెస్ యువనేత వేముల విపుల్ పరామర్శ



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 17:**రామన్నపేట పట్టణానికి చెందిన గొర్ల నాగరాజు మరణించగా, వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ యువనేత వేముల విపుల్ పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

# 50వ డివిజన్లో ఘనంగా ‘ఆశీర్వాద దీపం‘ కార్యక్రమం..

**- ప్రధాని మోడీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిజెపి పార్లమెంటు కన్వీనర్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 17:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా జాతీయ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం రాత్రి 50వ డివిజన్లో ‘ఆశీర్వాద దీపం‘ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి, రాత్రి సరిగ్గా 7 గంటలకు ఆశీర్వాద దీపాన్ని వెలిగించారు.ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని, దేశ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు మరింతకాలం కొనసాగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు, దేశ సర్వతోముఖాభివృద్ధికి ప్రధాని మోడీ చేస్తున్న కృషిని కొనియాడారు. మోడీ నాయకత్వంలో దేశం విశ్వవ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు గడిస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి గడపకూ చేరవేయాలని పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో, రాగి సత్యనారాయణ అశోక్ జి వంగల రవి గోపాల్ నరాల శంకర్ రుద్రం లక్ష్మణ్ చెల్లోజు సత్యనారాయణ పాల్గొన్నారు.

# కాంతార వినాయక మండపంలో జర్నలిస్టులకు ఘన సన్మానం

**భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న గణనాథుని ఉత్సవాలు..**


**రోజూ వేలాది మంది భక్తుల దర్శనం... అన్నదాన వితరణ చేయడం అభినందనీయం**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17:** షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని వెంకటేశ్వర థియేటర్ ఆవరణలో స్వామి వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, భారీ స్థాయిలో ఏర్పాటు చేసిన కాంతార వినాయక మండపంలో జర్నలిస్టులు శంకర్, వానరసి జగన్‌లకు ఎస్విఎస్ఎస్ వ్యవస్థాపకులు సాయి ప్రకాశ్ రెడ్డి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.కాంతార వినాయక మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రతిరోజూ సుమారు 5,000 నుంచి 6,000 మంది వరకు భక్తులు మండపానికి చేరుకుని గణనాథుని దర్శించుకుంటున్నారని నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా మండపం వద్ద ప్రతిరోజూ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషంగా నిలుస్తోంది. రోజువారీగా సుమారు 3,000 కిలోలకు పైగా అన్నదానం నిర్వహిస్తూ నిరుపేదలు, భక్తులకు భోజన సదుపాయం కల్పిస్తున్న నిర్వాహకుల సేవాభావాన్ని జర్నలిస్టులు శంకర్,వానరసి జగన్ అభినందించారు. వినాయక ఉత్సవాలను కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగా కాకుండా, భక్తులకు సేవ చేసే వేదికగా నిర్వహించడం అభినందనీయమని వారు అన్నారు. వేలాది మంది భక్తులకు దర్శనంతో పాటు అన్నదానం అందించడం ద్వారా ఎస్వీఎస్ఎస్ టీం సేవా స్ఫూర్తిని చాటుకుంటోందని పేర్కొన్నారు.భక్తి, సేవ, సామాజిక బాధ్యతలను సమన్వయం చేస్తూ కాం తార వినాయక మండపం నిర్వహిస్తున్న కార్యక్ర మాలు షాద్‌నగర్ పట్టణ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

# చట్టబద్ధ పాలనతోనే పౌరులకు న్యాయం






**- ఏఐజీ (లీగల్) రమణకుమార్**

**- సమర్థ పరిపాలనతో త్వరిత పరిష్కారం**

**- ఏఐజీ (అడ్మిన్) అన్యోన్య**

**- ఘనంగా డీజీపీ ఆఫీస్‌లో ప్రజాపాలన దినోత్సవం**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబరు 17:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐజీ గజరావు భూపాల్ పోలీసు బలగాల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐజీ (లీగల్) రమణకుమార్ మాట్లాడుతూ...శాంతిభద్రతల పరిరక్షణలోనే కాకుండా, ప్రజల హక్కుల పరిరక్షణలో కూడా చట్టబద్ధమైన పాలన అత్యంత కీలకమైనది అని తెలిపారు.

పౌరులందరికీ న్యాయం వేగంగా,సమర్థవంతంగా అందేలా చూడటంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుంది అని అన్నారు.ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడి సేవలు అందించడమే ప్రజాపాలన నిజమైన లక్ష్యం అని పేర్కొన్నారు.

అనంతరం ఏఐజీ (అడ్మిన్) జె. అన్యోన్య మాట్లాడుతూ...ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పరిపాలనా వ్యవస్థ సమర్థత ఎంతో ప్రధానమైనది.

పోలీసు శాఖలో అడ్మినిస్ట్రేషన్‌ను మరింత వేగవంతం చేస్తూ, ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం అని ఆయన చెప్పారు. ఈ వేడుకల్లో ఎస్పీ (లీగల్) సతీష్, పేషీ డీఎస్పీ భాస్కర్, స్టోర్స్ డీఎస్పీ సత్యనారాయణ, సీఎస్ఓ యోగేశ్వరరావుతో పాటు పలువురు ఏవోలు, సూపరింటెండెంట్లు, కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.